## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 190 | volume: 1, Issue: 190 | శనివారం 07 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ. కోటి సాయం



**నిజామాబాద్:**గతేడాది విధి నిర్వహణలో దుండగుల కత్తిపోటుకు గురై ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 1 కోటి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 'ప్రజా పాలన – ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రమోద్ భార్య ప్రణీత గారికి రూ. 1 కోటి చెక్కును అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రమోద్ త్యాగం ఎప్పటికీ మరచిపోలేమని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే పోలీస్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. ఇలాంటి ఘటనల్లో బాధిత కుటుంబాలకు తక్షణమే సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య ప్రాముఖ్యతపై దృష్టి ఆకర్షణ రాష్ట్రపతి



**సిమ్లిపాల్:**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశాలోని సిమ్లిపాల్ ప్రాంతంలో గిరిజన మహిళలు, యువతతో ప్రత్యేకంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారి జీవన పరిస్థితులు, విద్య, ఉపాధి అంశాలపై రాష్ట్రపతి చర్చించారు. రాష్ట్రపతి మాట్లాడుతూ విద్యే జీవితంలో మార్పుకు ప్రధాన సాధనమని స్పష్టం చేశారు. గిరిజన విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే మహిళలు, యువత కష్టపడి పనిచేస్తూ తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని రాష్ట్రపతి హితవు పలికారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో గిరిజన సమాజం కూడా క్రియాశీల పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. సిమ్లిపాల్ ప్రాంత గిరిజనులలో ఉన్న ప్రతిభ, శ్రమ దేశానికి బలమని పేర్కొన్న రాష్ట్రపతి, ప్రభుత్వం వారి సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం గిరిజన సమాజంలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపిందని అధికారులు తెలిపారు.

## వెండి ఆభరణాల కోసం వృద్ధురాలిని మంచంతో సహా ఎత్తుకెళ్లిన దొంగలు



**భిల్వారా జిల్లా:**వెండి ధరలు పెరగడంతో దొంగల కన్ను ఇప్పుడు వెండి ఆభరణాలపై పడింది. ఈ క్రమంలో 90 ఏళ్ల వృద్ధురాలి ఒంటిపై ఉన్న సంప్రదాయ వెండి ఆభరణాల కోసం దొంగలు అమానుషానికి పాల్పడ్డ ఘటన భిల్వారా జిల్లాలో చోటుచేసుకుంది. ఇంటి వరండాలో నిద్రిస్తున్న వృద్ధురాలిని మంచంతో సహా ఎత్తుకెళ్లి చోరీకి ప్రయత్నించారు. రాజస్థాన్‌లోని భిల్వారా జిల్లా కోథియా గ్రామంలో బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. మాజీ సర్పంచ్ నాథీ దేవి మాలి ఇంట్లో దొంగలు చోరీకి యత్నించారు. ఇంటి వరండాలో నిద్రిస్తున్న నాథీ దేవి అత్త అయిన చోటీ దేవి చేతులు, కాళ్లకు సుమారు ఒకటిన్నర కిలోల వెండి కంకణాలు, ఆభరణాలు ఉండటాన్ని గమనించిన దొంగలు వాటిని దోచుకునేందుకు పథకం వేశారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు బయటకు రాకుండా ఉండేందుకు దొంగలు ఇంటి తలుపుకు తాళం వేశారు. మంచంపై నిద్రిస్తున్న చోటీ దేవి అరవకుండా ఆమె నోరు మూసి, మంచంతో సహా సమీపంలోని పొలానికి మోసుకెళ్లారు. అక్కడ ఆమె చేతులు, కాళ్లు కట్టి, వెండి కంకణాలు తొలగించేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ హామీలపై ప్రజలు ఆలోచించాలి: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట:**హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని అబాది జమ్మికుంట గ్రామంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి సమావేశాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ఈ సమావేశాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రైతుబంధు, తులం బంగారం, వృద్ధులకు రూ. 4,000 పెన్షన్, వడ్లకు రూ. 500 బోనస్, మహిళలకు రూ. 2,500, బతుకమ్మ చీరలు వంటి హామీలు ఏవీ అమలుకాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. రైతుబంధు, సన్న వడ్లకు బోనస్, ఫీజు రీయింబర్స్‌మెంట్, షాదీ ముబారక్, పెన్షన్లు వంటి అనేక బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని విమర్శించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను వారి హామీలపై ప్రజలు గట్టిగా ప్రశ్నించాలని, మాయమాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో 13వ, 14వ వార్డుల్లో నిర్వహించిన మున్సిపల్ వార్డు స్థాయి సమావేశాలు విజయవంతంగా జరిగాయని తెలిపారు. "మన తెలంగాణను కాపాడుకోవాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నిలబెట్టాలంటే, జమ్మికుంట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి" అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎన్నికల ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్నామ్ బోర్డర్ అవుట్‌పోస్ట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన



**జమ్మూ కాశ్మీర్:**కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూ–కాశ్మీర్‌లో భారత్–పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న గుర్నామ్ బోర్డర్ అవుట్‌పోస్ట్‌ను నేడు సందర్శించారు. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల మధ్య కూడా సరిహద్దుల రక్షణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ దేశ భద్రతను కాపాడుతున్న జవాన్ల సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, తీవ్రమైన వాతావరణం, సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ సైనికులు అంకితభావంతో విధులు నిర్వర్తించడం దేశానికి గర్వకారణమన్నారు. వారి త్యాగాలు, సేవలు ప్రతి యువతకు దేశం పట్ల కర్తవ్యబోధ, సేవాభావానికి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. అవుట్‌పోస్ట్‌లో జవాన్లతో ముఖాముఖి మాట్లాడిన కేంద్ర మంత్రి, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. సరిహద్దు రక్షణలో వారు ఎదుర్కొనే పరిస్థితులు, తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు తెలుసుకుని అభినందనలు తెలిపారు. జవాన్ల ధైర్యసాహసాలు తనను గర్వంతో నింపాయని చెప్పారు. దేశ సరిహద్దుల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న సైనికుల త్యాగాలు మరువలేనివని అమిత్ షా పేర్కొన్నారు. వారి సంకల్పం, సేవాభావంతోనే దేశ భద్రత మరింత పటిష్టంగా ఉందని వ్యాఖ్యానించారు.

## ఇస్లామాబాద్‌లో షియా మసీదుపై బాంబు దాడి



**ఇస్లామాబాద్:** ఇస్లామాబాద్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో షియా మసీదును లక్ష్యంగా చేసుకుని జరిగిన భీకర దాడిలో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని స్థానిక అధికారులు ధృవీకరించారు. ఇస్లామాబాద్ ఆగ్నేయ ప్రాంతమైన తర్లాయ్ కలాన్‌లోని ఖదీజతుల్ కుబ్రా మసీదులో ఈ పేలుడు చోటుచేసుకుంది. శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రార్థనలకు హాజరైన సమయంలో పేలుడు సంభవించడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ప్రాథమికంగా ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. మసీదు ప్రధాన ద్వారం వద్ద దుండగుడు తనను తాను పేల్చుకున్నట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. ఈ దాడిని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండిస్తూ, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనకు ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించిన విషయం తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ హాకీకి భద్రాద్రి విద్యార్థి ఎంపిక



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్తా ప్రతినిధి) : ఫిబ్రవరి 7.** ఇటీవల జాతీయస్థాయి జార్ఖండ్ రాంచీలో నిర్వహించిన 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -17హాకీ పోటీలకు భద్రాద్రి జిల్లా కొత్తగూడెం గురుకులం మైనార్టీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎస్. హర్షిత్ ఎంపికయ్యాడు.

హర్షిత్ గతంలో అండర్□14, అండర్□17, అండర్□19 విభాగాలలో రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపించాడు. అతని కృషి ఫలితంగా జాతీయ స్థాయికి చేరుకోవడం పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా హర్షిత్‌ను ప్రోత్సహించిన గురుకుల మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ జీవన్ సార్, పీటీ మేడం కే. కవిత, పీటీ బత్తుల ఓంకార్ సార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిన్నప్పటి నుంచి కోచ్‌గా సహాయం చేసిన హిమము గారికి హర్షిత్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు...

**రామాయంపేట ఫిబ్రవరి 6 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేటలో అక్రమంగా తరలిస్తున్న 320 క్వింటల్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు, పటాన్చెరువు నుండి మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నారని ముందస్తు సమాచారంతో 44వ జాతీయ రహదారిపై అధికారులు తనిఖీ చేపట్టారు, ఈ క్రమంలో లారీలో తరలిస్తున్న సుమారు 300 క్వింటల్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని, సీజ్ చేశారు, లారితో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరసింహులు మాట్లాడుతూ పటాన్చెరువు నుండి మహారాష్ట్రకు అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడం జరిగిందని జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేయడంలో బియ్యం లోడ్ తో వెళ్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఆయన తెలిపారు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేది లేదని, అక్రమ రవాణాకు పాల్పడ్డ వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ నరసింహులు సివిల్ సప్లై జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టిన ప్రధాని మోడీ

**-పోరాడితేనే హక్కులు సాధించుకుంటాం టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్.రమేష్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 6** ప్రధాని మోడీ కార్మికుల హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టాడని, కేంద్రమరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడితేనే హక్కులు సాధించుకుంటాం



అని ట్రేడ్ యూనియన్ సెంటర్ అప్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర కార్యదర్శి ఆర్ రమేష్ అన్నారు. సిరికొండ లో శుక్రవారం ఎంపివో తార చంద్ కు పిబ్రవరి 12నాడు జాతీయ కార్మిక,కర్షక, ప్రజాసంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మె సబంధించిన సమ్మె నోటిస్ ను కార్మికులు కార్మికులు ఇచ్చిన సందర్బంగా టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీల ముందు సాగిలపడి దేశంలోని శ్రమజీవులను బలిపాశువులు చేస్తుందన్నారు. ప్రధాని మోడీ మత రాజకీయాలను చేస్తూ దేశమును శ్రమజీవులను కట్టు బానిసలుగా మార్చే కుట్రకు కోరుకుంటున్నారన్నారు. అందుకే కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రధాని మోడి తీరుకు నిరసనగా జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెను చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. కేంద్రం ఇప్పటికైనా కళ్ళు తెరిచి కార్మికుల కర్షకుల పుట్టగొట్టి పనులు మానుకోవాలి అన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఆయనకు తగిన బుద్ధి చెప్పాల్సివస్తుంది అని ఆయన హేచ్చరించారు. కార్యక్రమంలో టియుసియు నిజామాబాద్ రూరల్ కామారెడ్డి జిల్లా సహాయకార్యదర్శి ఎం. అనిస్, జిల్లా నాయకులు, ఎస్ కిశోర్, సిరికొండ మండల అధ్యక్షులు కే రాజన్న, మండల నాయకులు, శంకర్, బాలకిషన్, సలీం, గ్రామపంచాయతీ కార్మికులు,, కాశిరం, సుధాకర్, నరేష్. తదితరులు పాల్గొన్నారు.


## మార్కుక్ మండల్ తహసిల్దార్ సరిత చేతుల మీదగా మన వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామం విద్యానగర్ కాలనీకి చెందిన సిద్దిపేట జిల్లా ఇన్చార్జి విజయ్ కుమార్,మనవార్త క్యాలెండర్ ను మార్కుక్ మండల్ తహసిల్దార్ నరిత, చేతుల మీదుగా మర్కుక్ మండల్ లో ప్రారంభించారు. ఈసందర్బంగామనవార్తదినపత్రికగురించితెలపడంజరిగింది. అనంతరంమార్కుక్ మండల్



తహసిల్దార్ నరిత, మాట్లాడుతూ. ప్రస్తుతకాలంలోప్రజలకు,ప్రభుత్వాలకు, అధికారులకు వారదిగా నిలుస్తున్నవి పత్రికలు అని అన్నారు. ఈ పత్రిక రంగంలో అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిది మన వార్త దినపత్రిక అన్నారు. ప్రజలకు, అధికారులకు సారధిగా ఉంటూ ప్రజల సమస్యలపరిష్కారానికిముందుంటుంది అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలోముందుకుపోవాలని,మార్కుక్ మండల్ తహసిల్దార్ సరిత,పాములపర్తి గ్రామపంచాయతీ ఆఫీసర్ టీ. సురేష్, తెలియజేశారు.

## ఎం పీ వో అమీనా బాను చేతుల మీదగా మన వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామం విద్యానగర్ కాలనీకి చెందిన సిద్దిపేట జిల్లా ఇన్చార్జి విజయ్ కుమార్,మనవార్త క్యాలెండర్ ను( ఎం పీ వో )అమీనా బాను చేతులమీదుగామార్కుక్ మండల్ ఎంపీడీవో ఆఫీసు లోప్రారంభించారు. ఈ సందర్బంగా మన వార్త క్యాలెండర్ గురించి తెలపడంజరిగింది. అనంతరం ఎం పీ వో అమీనా బాను, మాట్లాడుతూ ప్రస్తుత కాలంలోప్రజలకు,ప్రభుత్వాలకు, అధికారులకు వారది గా నిలుస్తున్నవి పత్రికలు అని అన్నారు. ఈ పత్రిక రంగంలో అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిది మన వార్త దినపత్రిక అన్నారు. ప్రజలకు, అధికారులకు సారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటుంది అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పత్రిక ముందుకు పోవాలని,(ఎం పీ వో)అమీనా బాను,సూపర్డెంట్ అశోక్,జూనియర్ అసిస్టెంట్ సుకృత్, కంప్యూటర్ ఆపరేటర్ నర్సింలు, తెలియజేశారు.

## బొప్పపూర్ లోని బైపాస్ రోడ్డు లో గొర్ల మరియు మేకల అంగడి ప్రారంభించిన సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మండలం ఫిబ్రవరి:06** సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, మరియు బొప్పపూర్ పాలకవర్గం తో పాటుగా గొల్లపల్లి సర్పంచ్ కొండా రమేష్ గౌడ్, మరియు యువజన నాయకులు పొన్నాల వెంకటేష్, గ్రామ ప్రజలు గొర్ల బ్యారం చేసేవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి, మాట్లాడుతూ పరిసర మండలాల మరియు గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 31 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజ్ జితేందర్ నాథ్

**-గణనీయమైన ఊరట పొందిన జీఎస్ఆర్ ఎన్క్లేవ్, న్యూ బంజారా కాలనీ వాసులు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 6 మన వార్త:** అల్వాల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం అభివృద్ధి దిశగా మరో కీలక



ముందడుగు పడింది. జీఎస్ఆర్ ఎన్క్లేవ్ మరియు న్యూ బంజారా కాలనీల్లో 31 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు నేడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ రోడ్లు కాలనీవాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అవసరమైన అభివృద్ధి పనులుగా నిలిచాయి. ఈ రెండు కాలనీలు అధిక జనసాంద్రత కలిగిన ప్రాంతాలు కావడంతో, గతంలో రోడ్ల దుస్థితి కారణంగా వర్షాకాలంలో నీటి నిల్వలు, దుమ్ము, ప్రయాణ ఇబ్బందులు తీవ్రంగా ఉండేవని స్థానికులు తెలిపారు. తాజా సీసీ రోడ్ల పనులు ప్రారంభం కావడంతో ఈ సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసుల ఉత్సాహభరిత భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అభివృద్ధి పనులను స్వాగతించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈ రోడ్ల అభివృద్ధి తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని, భద్రతాయుత రాకపోకలకు దోహదపడుతుందని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, నాగేశ్ యాదవ్, రూపేష్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస రావు, వాసు, వెంకట్ రామి రెడ్డి, సాయి కుమార్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్ రావు, సికిందర్, ప్రసాద్, బాలకృష్ణ, విశాల్, ధాము, రమేష్, వికాస్, కృష్ణం రాజు తదితరులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అభివృద్ధి పనులకు స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకుల హాజరు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, నవీన్, విష్ణు, రాజేందర్, సందీప్, రాము, సెల్వరాజ్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు. ప్రజల అవసరాలే అభివృద్ధికి ప్రాధాన్యం ఈ సందర్భంగా డివిజన్ 133 కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్ మాట్లాడుతూ,కాలనీవాసుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ సీసీ రోడ్ల పనులను ప్రారంభించాం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం అందించడమే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో కూడా డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు. ఈ సీసీ రోడ్ల అభివృద్ధి పనులు పూర్తయితే జీఎస్ఆర్ ఎన్క్లేవ్, న్యూ బంజారా కాలనీల్లో రవాణా మరింత సులభమవడంతో పాటు పరిశుభ్రత, భద్రత, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# అట్టహాసంగా సృజనాత్మకత పోటీలు




**- ప్రథమ స్థానంలో సంగారెడ్డి విద్యార్థులు...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 6 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి రంజోల్ లో గల శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసే సృజన టెక్ ఫెస్ట్ 2025-26 పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఎలక్ట్రికల్ విభాగంలో 6 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పోటీపడ్డారు. సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ విద్యార్థులు కనపరిచిన సృజనాత్మక పోటీలో ప్రథమ స్థానం సాధించగా, చేగుంట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రెండవ స్థానం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని న్యాయ నిర్ణేత అధికారులు పేర్కొన్నారు. న్యాయ నిర్ణేతలుగా సింగూర్ పవర్ ప్లాంట్ ఏడిఈ యం సౌజన్య, బీవీఆర్ఐటి కళాశాల ఆచార్యులు కె రాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి రమేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీమతి సుష్మా, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 3 వ ధమ్మ యాత్ర కరపత్రం విడుదల



**- పాదయాత్ర విజయవంతానికి విస్తృత ప్రచారం...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 6 (మన వార్త):** కర్ణాటక రాష్ట్రం కలబుర్గి (గుల్బర్గా) సిద్దార్థ బుద్ధవిహార్ నుండి తెలంగాణ రాష్ట్రం నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు కొనసాగుతున్న 3 వ ధమ్మ యాత్ర కు సంబంధించిన కరపత్రాన్ని డిక్కీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎల్ జనార్ధన్ ఆయా సామాజిక ఉద్యమకారులతో కలిసి విడుదల చేశారు. కోహీర్ మండలం కొత్తూరు (డి) అంబేద్కర్ విగ్రహం ముందు, మునిపల్లి మండలం లింగంపల్లి హనుమాన్ మందిరం మందు ఈ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ సర్వ మానవ క్షేమాన్ని ఆశిస్తూ, ప్రపంచ శాంతిని కోరుతూ, ధమ్మ మార్గాన్ని ప్రచారం చేస్తూ కొనసాగుతున్న పాదయాత్ర ఈ నెల 2 న కలబుర్గిలో ప్రారంమైనదని, మార్చి 1 న నాగార్జున సాగర్ బుద్ధవనం వద్ద ముగుస్తుందని పేర్కొన్నారు. ధమ్మ పాదయాత్ర తేది ఫిబ్రవరి 12 సాయంత్రం లింగంపల్లి కి చేరుకుంటుందని, స్థానిక ప్రజలు కుల మతాలకతీతంగా బంతోజీలకు స్వాగతం పలికి మాంక్ ల ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ ప్రభు, చింతల్ ఘాట్ సర్పంచ్ విద్యాసాగర్, లింగంపల్లి ఉప సర్పంచ్ రాజనరసింహ, సీనియర్ జర్నలిస్టు అశోక్ కుమార్, దిగ్వాల్ రమేష్, రియాజ్, కంకోల్ నర్సిములు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, మిత్రపక్షంతోనే పట్టణ అభివృద్ధి,సమస్యల పరిస్కారం


**-నిత్యం ప్రజలతో ఉండే బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం అభ్యర్థుల విజయంతోనే మధిర అభివృద్ధి...**

**-బిఆర్ఎస్ నేత వేల్పుల శివ...**



**మధిర, ఫిబ్రవరి6( మన వార్త):** బిఆర్ఎస్ ఆ పార్టీ మిత్రపక్షం సిపిఐ,సిపిఎం ప్రజా ప్రతినిధులతోని మధిర పట్టణ అభివృద్ధి,సమస్యల పరిస్కారం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ నేత వేల్పుల శివ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వ వార్డు సిపిఐ,సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి తన సతీమణి రామాల కవిత గెలుపును కాంక్షిస్తూ వేల్పుల శివ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వేల్పుల శివ మాట్లాడుతూ,విద్యావంతురాలైన రామాల కవితని వార్డు ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. కవితను గెలిపిస్తే 20 వార్డులో ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని,ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు,వీధి దీపాలు,పెన్షన్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం కూటమికి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని అలాంటిది మన అభ్యర్థులే కౌన్సిలర్ గా ఉంటే ప్రజలకి మేలు జరుగుతుందన్నారు. రామాల కవిత ఎన్నికల గుర్తు కారు గుర్తు అని మీ అమూల్యమైన ఓటు ముద్ర కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జన్మదిన వేడుక



**మధిర, ఫిబ్రవరి6( మన వార్త):** సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు గుర్రాల రాజు రెడ్డి వారిని కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో, సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మండల యాదవ సంఘం అధ్యక్షులు మండే శ్రీనివాస్ యాదవ్, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని జన్మదిన వేడుకలను తెలియజేశారు . మన అభ్యర్థులే కౌన్సిలర్ గా ఉంటే ప్రజలకి మేలు జరుగుతుందన్నారు. రామాల కవిత ఎన్నికల గుర్తు కారు గుర్తు అని మీ అమూల్యమైన ఓటు ముద్ర కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## 14వ వార్డులో జనసేన అభ్యర్థి జంగం స్వాతి సుధాకర్ హోరాహోరీ ప్రచారం




**గజ్వేల్ ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి జంగం స్వాతి సుధాకర్ గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం వార్డులో విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సినిమా నటులు 'గబ్బర్ సింగ్ టీం' ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బృందం సభ్యులు అభ్యర్థితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గబ్బర్ సింగ్ టీం సభ్యులు మాట్లాడుతూ వార్డులోని ప్రతి వీధి, ప్రతి సమస్యపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి జంగం స్వాతి సుధాకర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం గజ్వేల్‌కు రావడం జరిగిందని వారు పేర్కొన్నారు. 24 గంటలు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరించే తత్వం స్వాతి సుధాకర్ సొంతం అన్నారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు, విద్యుత్ సమస్యలు, తాగునీటి (నల్ల) సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా చొరవ చూపుతారని హామీ ఇచ్చారు. సామాన్యుడి గొంతు మున్సిపాలిటీలో వినిపించాలన్నా గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జంగం స్వాతి సుధాకర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** జిల్లా కలెక్టర్ కె. హైమావతి కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాంను పరిశీలించారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# అభివృద్ధే మా అజెండా...



**గజ్వేల్, ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతోంది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుంటుకు శిరీష రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి గుంటుకు శిరీష రాజు మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ గా చేసిన అనుభవంతో వార్డు ప్రజలతో తనకు విడదీయరాని సంబంధం ఉందన్నారు. వార్డులో ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరించానని, అందుకే ప్రజలు తమను ఆదరిస్తున్నారని తెలిపారు. వార్డులో ఇప్పటికే 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలిన 10 శాతం పనులు గెలిచిన వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వార్డులోని ప్రతి గల్లీలో సీసీ రోడ్లు వేయించిన ఘనత, ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా నీరు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, కంటి వెలుగు వంటి పథకాలు ప్రతి గడపకు చేరాయని, ప్రజలు ఇంకా ఆ మేలును గుర్తుంచుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, మున్సిపాలిటీ పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయిందని విమర్శించారు. వార్డు ప్రజలు అభివృద్ధిని కాంక్షించి, కారు గుర్తుకే ఓటు వేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో కొనసాగుతున్న హస్తం జోరు- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**రామాయంపేట ఫిబ్రవరి 6 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీని హస్తం కైవసం చేసుకుంటుంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు రామయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోచమ్మల నవనీత గణేష్ ను గెలిపించాలంటూ కౌన్సిలర్ అభ్యర్థి తోపాటు చైర్మన్ అభ్యర్థి లావణ్య నాగరాజు లతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రచారాన్ని నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఉచిత విద్యుత్తు ఉచిత సౌకర్యం ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలను చేపట్టి పేదలకు అండగా నిలవడం జరిగిందని వారు అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ 12 కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 11 వ తేదీ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు పబ్లిక్ హాలిడే...



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల ప్రాంతాల్లో ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల పోలింగ్ రోజు ఫిబ్రవరి 11 వ తేదీ నాడు సెలవులను ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలలో తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన ఎన్నికలు జరుగనున్న జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు పబ్లిక్ హాలిడే ను అమలుచేయడంజరుగుతుందనిప్రభుత్వ,ప్రైవేట్,సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వాళ్ల ఓటు హక్కునుసద్వినియోగం చేసుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసేలా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నెగోషియబుల్ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ 1981 ప్రకారం ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 4 మున్సిపాలిటీల పరిధిలో గల బ్యాంకులకు కూడా సెలవు వర్తిస్తదని తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమతమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ అమీద్ అధికారులను ఆదేశించారు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ అమీద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సంబంధిత శాఖలఅధికారులతోసమావేశం నిర్వహించి జిల్లాలో జిల్లా స్థాయి సీఎం కప్పు క్రీడల నిర్వహణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12, 13, 14 తేదీలలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి సీఎం క్రీడా పోటీల నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలలో డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన దాదాపు 7 వేలకు పైగా క్రీడాకారులు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా, క్యారం, చెస్, కరాటే, బేస్బాల్, బాక్సింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, హాకీతదితర25క్రీడాంశాలలోపాల్గొననున్నారని తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాస్థాయి పోటీల నిర్వహణకు వివిధ శాఖలకు విధులను అప్పజెప్పడం జరిగిందని వాటిని సక్రమంగా నిర్వహించి క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్రీడలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా 3 రోజుల పాటు క్రీడలు జరగనున్నందున క్రీడలు నిర్వహించే ప్రదేశంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, గ్రౌండ్ ప్రిపరేషన్, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, క్రీడాకారులకు భోజనం వసతి, మెడికల్ క్యాంపు, ఏర్పాటు చేయాలని. పోటీలు నిర్వహించేందుకు ఫిజికల్ డైరెక్టరు ఇతర సిబ్బందిని నియమించాలని అన్నారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ భూపాల్, ఎస్సి డిఓ హమీద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్, డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపు 18వ వార్డు అభివృద్ధికి మలుపు...



**-నేను మీకు నాయకుడిని కాదు... సేవకుడిని...**

**-18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందే శంకర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05** బిఆర్ఎస్ పార్టీ గెలుపు వార్డు అభివృద్ధికి మలుపు అని 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందే శంకర్ అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 18వ వార్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి కారు గుర్తు పై మీ అముల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. నన్ను మరల కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎరుకల బస్తిలో 6 నుండి 10వేల లీటర్ల స్టోరేజ్ కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణం , గతంలో మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులు , నూతన వాటర్ పైప్ లైన్ లో ఏర్పాటు , నూతన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు , ప్రధాన కూడళ్ల తోపాటు ప్రతి గల్లీలో వీధిలైట్ల ఏర్పాటు , అర్హులైన వారందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఓటర్ మహాశయులకు హామీ ఇచ్చారు. తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ , బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందే శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో అందే నర్సింహ్మ , చాట్ల అజయ్ కుమార్ , మచ్చ దయానంద్ , కోలను శేఖర్ , నామాల వెంకటేష్ , సొప్పరి రవి , వంగ సురేష్ , నరేష్ చారి , అందే సాయి , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట రెవెన్యూ డివిజన్ కావాలంటే కాంగ్రెస్ కు ఓటెయ్యండి...

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు...**

**రామాయంపేట ఫిబ్రవరి 6 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన



అభ్యర్థులను గెలిపించాలని రామాయంపేట అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చి సిద్దిపేట గజ్వేల్ నియోజకవర్గం సమానంగా అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హనుమంతరావు అన్నారు, రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీలోని ఆరు పది వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ముందుగా మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు, దేవాలయంలో ఆలయ అర్చకులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలను అందజేశారు, బీఆర్ఎస్ మోసం చేస్తూ మాయమాటలు చెబుతూ అధికారంలోకి వచ్చి పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టకుండా కల్వకుంట్ల కుటుంబమే బాగుపడదని మైనంపల్లి హనుమంతరావు మండిపడ్డారు, ర్యాలీగా తరలివెళ్లి ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలంటూ ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు, వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా, పుట్టి సందీప్, చైర్మన్ అభ్యర్థి లావణ్య నాగరాజు లతో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే హరీష్ రావును రామాయంపేటకు రాకుండా చూడాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని రామాయంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్తోనే అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు, ముఖ్యమంత్రితో ఉన్న సాన్నిహిత్యంతో రామాయపేట మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి మున్సిపల్ పట్టణాన్ని గజ్వేల్ సిద్దిపేట తరహా అభివృద్ధి చేస్తానని తెలిపారు బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ఇచ్చిన మాటలలో కూడా ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఎక్కడ కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడం జరుగుతుందని తెలిపారు, పది సంవత్సరాలలో చేయని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాలలో చేసి చూపించడం జరిగిందని రామాయపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో రామాయంపేటకు మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరుస్తామని వారన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, పోతరాజు రమణ, పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, నాయకులు దేమే యాదగిరి, రాజు రెడ్డి, అమర సేనా రెడ్డి, దేశెట్టి సిద్ది రాములు, లింగం గౌడ్, చింతల స్వామి, యాదవరావు, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్, రాజాసింగ్, ఎనిశెట్టి సంతోష్ దారం సంతోష్, స్వామి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు


## విద్యావర్ధిని పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టంపై ఇన్స్పెక్టర్ దుర్గా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...




**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి**సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీపెరుమాళ్,ఆదేశానుసారం సిద్దిపేట షీటీమ్ సిబ్బంది సిద్దిపేట పట్టణం లోని విద్యావర్ధిని పాఠశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో భాగంగా ఇన్స్పెక్టర్ దుర్గా, మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలు , పిల్లలకి భరోసా సెంటర్ అందించే సేవల వివరాలు, పోక్సో చట్టం, నేరాలకు విధించే శిక్షలు,కొన్ని కేస్ స్టడీస్ ద్వారా అవగాహనసోషల్ మీడియా లాభాలు, నష్టాలు, విద్య యొక్క ప్రాముఖ్యత,గుడ్ టచ్ □ బ్యాడ్ టచ్ ఇలా అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా డయల్ 100, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతను గురించి కూడా క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , సుధాకర్ , షి టీమ్ సిబ్బంది , పాఠశాల హెడ్ మాస్టర్ మోహన్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి

**–మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్...**



**గజ్వేల్ ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పథకాలతో పేదలను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి నవ్యశ్రీ, షహనాజ్ సమీర్, గాజుల భారతమ్మ, కొండల్ రెడ్డి తదితరులకు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలు అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ భర్తీతోపాటు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ 42 శాతం రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉండగా, బిఆర్ఎస్ పార్టీ నేతలు కోర్టుల్లో కేసులు వేయించి వారి అభ్యున్నతిని అడ్డుకున్నట్లు ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలమని దొంగ మాటలు చెప్పిన బిఆర్ఎస్ బుట్టెంగారి మాధవరెడ్డితో కేసులు వేయించి బీసీల అభ్యున్నతి అడ్డుకున్నట్లు చెప్పారు. గజ్వేల్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, తద్వారా సీఎం రేవంత్ రెడ్డి నుండి అధిక నిధులు సాధించవచ్చని చెప్పారు. అంతేగాకుండా మల్లన్న సాగర్ ముంపు బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు చేర్చుతుండడంతో వారి వారి జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో పక్కదారి పట్టిన కేంద్ర ప్రభుత్వ నిధులు

**–జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్...**

**గజ్వేల్ ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులు పక్కదారి



పట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం అడిగినన్ని నిధులు కేటాయిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి పల్పనూరి కల్పన రవీందర్ రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే కల్పన రవీందర్ రెడ్డికి మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. నిస్వార్థంగా, నిజాయితీగా, సేవలందించే అభ్యర్థులను ప్రోత్సహించడం బాధ్యతగా గుర్తించాలని, అయితే ఇప్పటివరకు గజ్వేల్ పట్టణంలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రైల్వే లైన్ ఏర్పాటు, మొక్కల పెంపకం తదితర వాటికి కేంద్ర నిధులు మంజూరీ చేసినట్లు స్పష్టం చేశారు. బిజెపి అభ్యర్థులను ఆదరిస్తేనే గజ్వేల్ పట్టణ అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేస్తూశీడగా, ఖజానా ఖాళీ చేసిన ప్రస్తుత కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరీ చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుశీదని వివరించారు.

## 48 గంటల నిబంధన తూచా తప్పకుండా పాటించాలి...



**–నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు , రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని , సభలు , సమావేశాలు , ర్యాలీలు , మీడియా , ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. రాజకీయ పార్టీలు , పోటీలో ఉన్న అభ్యర్థులు , మీడియా యాజమాన్యాలు 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని , స్వేచ్ఛాయుత , పార దర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

## గజ్వేల్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

**గజ్వేల్ ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని



4వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ షరీఫ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాల ఫలితంగా రింగ్ రోడ్డు నిర్మాణంతోపాటు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు అసంపూర్తిగా ఉన్నాయని విమర్శించారు. అంతేకాకుండా తాగునీటి సమస్య, లోపించిన పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అయితే మల్లన్న సాగర్ నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులు బిఆర్ఎస్ నేతలను నిలదీయాలని పిలుపు ఇచ్చారు. నిర్వాసితులను నమ్మించి గొంతు కోసిన కేసీఆర్, హరీష్ రావులు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను పేదలకు వర్తింపజేయడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలని, వాటి పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 2 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత సంతోష్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్, ఫిబ్రవరి 06 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గోలి మమత సంతోష్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని, రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. , నిరంతరం ప్రజాసేవ చేస్తూ నిరుపేద కుటుంబాలు కు పుస్తే మట్టలు పేద కుటుంబంలో ఎవరైనా చనిపోయిన ఆర్థిక సహాయం అందజేశాను బీఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. 2 వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, వార్డు సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రచారంలో పాల్గొన్న కొల్గురు సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి పురం ఆంజనేయులు రవీందర్ రెడ్డి నరేష్ గౌడ్ గణేష్ స్వామి టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థుల ఎంపిక



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) ఫిబ్రవరి 6**విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ కూకట్ పల్లి పి.యన్.యం. ఉన్నత పాఠశాలలోహౌఈనెల 8న (ఆదివారం) జరిగే రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్హౌపోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థులు ఎంపికైనారు. గత సంవత్సరం డిసెంబర్ 30న ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ వివిధ విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థులు జిల్లా ఛాంపియన్లుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అబాకస్ విభాగాలలో బి. ప్రహర్ష, కె.అనన్య పాటిల్, వి. సాధ్వి, యన్. కార్తీక (విజివలైజేషన్), యస్. అధిత్య లు, వేదిక్ మ్యాథ్స్ విభాగంలో బి. లక్ష్మి ప్రసన్న, కె. రోహిత్, జి. అద్వైత్ రెడ్డిలుహౌఎంపిక కావడం జరిగింది. శుక్రవారం పాఠశాలలో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ప్రవేశ పత్రాలను అందించి ప్రశంశించి,రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించాలని సూచించారు. నిరంతర అభ్యాసం ద్వారానే గణితంలో ప్రవీణ్యం పొందవచ్చని, పోటీ పరీక్షలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీస్తాయని ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీతాలు బకాయి-ఆపరేటర్ల బహిష్కరణ



**–నాలుగు నెలలుగా వేతనాలు లేవని ఆవేదన...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 06 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ,గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు గత నాలుగు నెలలుగా జీతాలు అందకపోవడంతో తాత్కాలికంగా తమ విధులను బహిష్కరిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో శశికళ మరియు మండల పంచాయతీ అధికారికి శ్రీనివాస్ కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,వెంటనే బకాయిలను విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ధనుజ్ కుమార్,రమేష్,నరేష్,చంద్రశేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భజలాలు కాపాడాలి



**–సాగునీరు భరోసా కోసం బత్తిని స్వామి డిమాండ్...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 06 (మన వార్తా ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ (అనంతగిరి) రిజర్వాయర్ నుంచి అనంతారం పెద్ద చెరువులోకి నీటిని విడుదల చేసి,బిక్కవాగు మరియు రహీంఖాన్ పేట సింగరాయ చెరువులలో సరైన ప్రవాహం ఉండేలా,స్థానిక మానకొండూర్ డాక్టర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించాలని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బత్తిని స్వామి మాట్లాడుతూ చెరువులు,బావులు,బోర్లు ఇప్పటికే అడుగంటీ పోతున్నాయి వచ్చేది వేసవికాలం సాగునీరు అందకుండా పంటలు ఎండిపోకుండ,భూగర్భజలాలను రక్షించడానికి రీజర్వాయర్లోని నీటిని ముందే విడుదల చేయాలని బత్తిని స్వామి కోరారు. పేద రైతుల భరోసా,భూగర్భజలాల రక్షణ మరియు పంటల పరిరక్షణ కోసం చర్యలు వెంటనే తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారుల పాత్ర కీలకం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05**మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ముఖ్యమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పి ఓ , ఏ.పి.ఓ శిక్షణ తరగతులలో , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి ఓ , ఏ.పి.ఓ ల శిక్షణ తరగతులలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి అవగాహనతో , బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు చాలా జాగ్రతగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలన్నారు. పోలింగ్ సామాగ్రిని ఉదయం 8 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఉండాలన్నారు. పోలింగ్ సామగ్రి అన్ని ఉన్నాయా లేవా అని పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ వచ్చాయా లేదా చెక్ చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు సులభంగా ఓపెన్ అవుతున్నాయ..లేదా అని ముందస్తుగానే చెక్ చేసు కోవాలన్నారు. స్వస్తిక్ గుర్తు , మున్సిపాలిటీలకు సంబంధించిన స్టాంపులు అన్ని వచ్చాయ..లేదా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ప్రతి ఒక్క ఓటరు తన ఓటును బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారా లేదా.. అని పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ రోజున సమయ పాలన పాటించడం తోపాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రకియ ముగిసిన తర్వాత మళ్లీ పోలింగ్ సామగ్రిని జాగ్రత్తగా తీసుకోవాలి రిసెప్షన్ కౌంటర్ లలో అప్పగించాలని తెలిపారు. ప్రతి పి.ఓ , ఏ.పి.ఓ అధికారి తన బాధ్యతను సమర్ధంగా నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహక రించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి , గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , మున్సిపల్ కమిషనర్లు , తాసిల్దార్లు , పి.ఓ లు , ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ ఆరోగ్యం



– ఐసిడిఎస్ సూపర్వైజర్:పద్మ...

శంకరపట్నం:ఫిబ్రవరి06(మనవార్త ప్రతినిధి)పౌష్టికాహారంతోనే గర్భిణులు బాలింతలు పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు.కొత్తగట్టు అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన శుక్రవారం సభలో ఆమె మాట్లాడారు.ప్రీ స్కూల్ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని ఆమె సూచించారు.దశ నుండి సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే బిడ్డ సరైన బరువుతో పుడుతుందని సమతుల్య ఆహారం విశ్రాంతి తీసుకోవాలని అన్నారు.ఫ్రైడే సభలో భాగంగా అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ కమిటీ మీటింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడ సుజాత-రాజిరెడ్డి హెల్త్ సూపర్వైజర్,సైన్స్ టీచర్,అంగన్వాడి టీచర్,ఏఎన్ఎం,ఆశా,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు...

–మద్యం సేవించి వాహనాన్ని నడిపిన ఒక వ్యక్తికి ఐదు (05) రోజుల జైలు శిక్ష..

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి**సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా తొమ్మిది మంది మద్యం



సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 తొమ్మిది మందికి రూ.81,500/- జరిమానా , ఒక వ్యక్తికి ఐదు (05) రోజులు జైలు శిక్ష విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులు కి ఒక్కొక్కరికి రూ. 5,000/- చొప్పున మొత్తం రూ. 10,000/- జరిమానా.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు.మద్దెల మహేష్ బాబు, వయసు 32 , వృత్తి. టైల్స్ వర్క్ నివాసం అంబేద్కర్ నగర్ సిద్దిపేట పట్టణం.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపేవాళ్లనికట్టడిచేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ళ కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమనిప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేలరూపాయలజరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.పదివేలరూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడవవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్, టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మానవత్వం చాటుకున్న బి ఆర్ ఎస్ నేత గోలి సంతోష్



**గజ్వేల్ ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ 2 వ వార్డ్ లో శుక్రవారం నిర్మాణంలో ఉన్న ఒక భవనం నుండి జారిపడి గాయాల పాలైన వ్యక్తిని అటుగా వెళుతున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ వెంటనే స్పందించి తన సొంత వాహనంలో హాస్పిటల్ కు గాయపడిన వ్యక్తిని తీసుకువెళ్లి త్వరితగతిన వైద్య పరీక్షలు నిర్వహించి తక్షణం వైద్యం అందే విధంగా వైద్యులకు సూచించారు కాగా సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ అందరికీ అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గోలి సంతోష్ కు పలువురు అభినందనలు తెలిపారు

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో మహిళలు కీలకం కావాలి



**– ఎమ్మెల్యే సతీమణి: కవ్వంపల్లి అనురాధ...**

**మానకొండూర్/ శంకరపట్నం:ఫిబ్రవరి06(మన వార్త ప్రతినిధి)** కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని మానకొండూర్ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ కోరారు.శుక్రవారం నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లిలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి మమత-మల్లేశంగౌడ్ తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ,, మహిళ సంక్షేమం,అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు ఆదరించాలని,ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించుకోవడం ద్వారా తమ అభిమానాన్ని మహిళలు చాటుకోవాలన్నారు.ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని,మహిళా అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మహిళ సాధికారత దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు అండగా నిలిచి,మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల రూపంలో తమ మద్దతును తెలియజేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మహిళల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత గెలుపు ఖాయమని తెలుస్తోందని,పోలింగ్ జరిగే రోజు వరకూ ఇదే ఉత్సాహంతో కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ అభ్యర్థి మమతను గెలిపించుకోవాలని డాక్టర్ అనూరాధ కోరారు.ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని,గెలుపు లక్ష్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని,పోలింగ్ వరకూ మహిళలు ముఖ్యంగా పార్టీశ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశాన్ని తనకు కల్పించాలని కోరారు.స్థానికురాలినైన తనను ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడతానన్నారు.సదాశయంతో ఎన్నికల బరిలోకి దిగానని,ఈ ఎన్నికల్లో కార్పొరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా సదాశివపల్లి గ్రామస్తులు తమ ఐక్యత చాటాలని మమత కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మానకొండూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర తో పాటు మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు మట్టి పరీక్ష అవగాహన కార్యక్రమం




**–ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీమతి హేమలత...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 6** సిరికొండ మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు మట్టి పరీక్ష (Soil Testing) అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందినిపుణులు మట్టి పరీక్ష యొక్క ప్రాముఖ్యత, మట్టి పోషకాలు, PH విలువ,మట్టి సారవంతత మరియు సమతుల ఎరువుల వినియోగం గురించి వివరంగా తెలియజేశారు. మట్టి నమూనాలను సేకరించే సరైన విధానం మరియు ల్యాబ్‌లో పరీక్షించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.అలాగే Soil Health Card (SHC) మొబైల్ యాప్ గురించి వివరించి, రైతులు యాప్ ద్వారా ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, మట్టి నమూనాలను నమోదు చేయాలి, టెస్ట్ రిపోర్ట్ పొందాలి అనే విషయాలను వివరించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ భూమి మట్టి ఆరోగ్య వివరాలను తెలుసుకొని సరైన పంటలు మరియు ఎరువులను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKV) గురించి కూడా వివరించి,వ్యవసాయ అభివృద్ధి మరియు మట్టి ఆరోగ్యం మెరుగుదలకు ఈ పథకం ద్వారా మద్దతు అందుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వృత్తి విద్యా ఉపాధ్యాయులు శ్రీ జాడి సాయి వినయ్ గారు, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి B. జమున గారు సమన్వయం చేశారు.మిగతా ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హేమలత గారు మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకొని తమ గ్రామాల రైతులకు కూడా ఈ జ్ఞానాన్ని పంచాలని సూచించారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిద్దాం



**కల్వకుర్తి. ఫిబ్రవరి 6.మనవార్త ప్రతినిధి** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 1. 9.10. వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఖలీల్. పద్మ జగదీష్. కవిత పంతు నాయక్ అభివృదే లక్ష్యంగా వార్డు ప్రజల ఆశీస్సులతో వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై మీకు తెలిసిన వ్యక్తిగా1.9.10వ వార్డు కౌన్సిలర్లుగామీ ముందుకు వస్తున్నానని , పదవి కోసం కాదు.. ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు వారు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో 9 వ కౌన్సిలర్ గా అభ్యర్థిగా ఖలీల్. పదవ వార్డ్ కౌన్సిలర్ గా పద్మ జగదీష్. ఒకటవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కవితా పంతు నిల్చడం జరిగిందని కాలనీ ప్రజలు ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు రక్షణగా నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ చేపట్టిందని అనడానికి అతిశయోక్తి లేదని1.9.10వ వార్డులో విశాలమైన రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీతోనే ఆమనగల్ పట్టణాలలో అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను ఆదరిస్తే 1.9.10వ వార్డులను మరింత అభివృద్ధి దిశగా ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.1.9.10 వ వార్డులో పోటీలో ఉన్న వ్యక్తులు ప్రజల పక్షాన నిలబడే వ్యక్తులని ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటాన నితెలియజేసారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని , గత కెసిఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు , రైతుబంధు , రైతు బీమా కెసిఆర్ కిట్టు , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను అమలుపరచిన పార్టీగా బిఆర్ఎస్ ఉంటుందని వచ్చే మూడేళ్ల తరువాత మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఇప్పటికే ఆమనగల్ పట్టణాలలో గ్రామాలలో కారేకావాలి..కెసిఆర్ ఏ రావాలని అని బలంగా కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.1.9.10 వ వార్డు ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున తనకు 1.9.10 వ వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ ఆమనగల్ 1.9.10 కాలనీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష..



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసరప్రాంతాలలోవాహనాలు తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి ఇద్దరికి రూ. 21,000/- జరిమానా , ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు దింగిని విజయ్, నివాసం సిద్ధిపేట పట్టణం.ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ఉపేందర్,మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమనిప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ భరోసా




**కల్వకుర్తి. ఫిబ్రవరి 6 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండలం గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలో కానుగు భాయ్ తండా లోనిన్న సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ నేనావత్ బుజ్జి మరణించింది. స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ నేనావత్ బుజ్జి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఏ సహాయం చేయడానికి అయినా ముందుంటుందని తన చారిటబుల్ ట్రస్ట్ తరఫున 5000 వేల రూపాయలను నేనావత్ బుజ్జి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అలాగే మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ హనుమ హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని ఆటో నడుపుతూ హార్ట్ ఎటాక్ తో చనిపోయాడాని తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అట్టి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఎప్పుడు ఇలాంటి సాయం ఉన్న తను ఉన్నానని భరోసా కల్పించి తక్షణసాయంగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి 5000 రూపాయలను కేతావత్ హనుమ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచులుశ్రీను నాయక్ ప్రేమ జవహర్లాల్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ మాజీ ఎంపిటిసి సక్రి మాజీ డైరెక్టర్ లయక్ అలీ మాజీ రైతు సమితి అధ్యక్షులు నరసింహ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్ వార్డు సభ్యులు చాంది లక్ష్మణ్ నాగార్జున మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయకులు భీమన్ శంకర్ జగన్ భాస్కర్ హరి రాజశేఖర్ గోపాల్ పత్తి రాందాస్ కళ్యాణ్ శీను చందర్ రవి కిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెబ్బేరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం..



**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు.ఫిబ్రవరి06 (మన వార్త ప్రతి నిధి)**జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని 1,2,3,4,5,6వ వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గంధం కుసుమ ఉత్తమ్, రెండవ వార్డు అభ్యర్థి, సుమిత్రఎల్లారెడ్డి,మూడో వార్డు అభ్యర్థి వెంకటరమణ, నాల్గవ వార్డు అభ్యర్థి జములమ్మ, ఐదవ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి శివ, ఆరవ వార్డు అభ్యర్థి తాటికొండ కృష్ణ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు.పెబ్బేరు పట్టణంలో పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు.అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి,గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్,రాంచంద్రారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి,శ్రీహరి రాజు,రాజశేఖర్ రెడ్డి,పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకొని పరిష్కారం

**ఇల్లంతకుంట 11,12వ వార్డుల్లో సర్పంచ్ పర్యటన మామిడి రాజు..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 06 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో శుక్రవారం



11వ,12వ వార్డుల్లో స్థానిక సర్పంచ్ మామిడి రాజు,వార్డు సభ్యులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ముఖ్యంగా తాగునీటి కొరత,డ్రైనేజీ సమస్యలు,రహదారుల దుస్థితి,పారిశుధ్య లోపాలు వంటి అంశాలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.అదే సమయంలో ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచ్ పరిశీలించి,పనుల పురోగతిని తెలుసుకున్నారు.సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ,ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి దశలవారీగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఇంద్రమ్మ ఇండ్ల పనులు నాణ్యతతో,నిర్ణీత కాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగుల కార్తీక్,చేరాల వంశీకృష్ణ,మామిడి శ్రీనివాస్,రాకం సుమన్,అంతటి శ్రీకాంత్ గౌడ్,కూనబోయిన రఘు,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,నాయకులు కొట్టె వెంకన్న,దేవయ్య,ఎర్రోజు రవితేజ,దుర్గయ్య,సురేష్,రమేష్,బాబు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం..



**పెబ్బేరు.ఫిబ్రవరి06(మనవార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సూర్యవంశం పరుశురాముడు (జర్నలిస్ట్)సతీమణి జయమ్మ 100మంది శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు ఆలయంలో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో గురు స్వాములు.తరుణ్ స్వామి వెంకటేష్,నరసింహ,మన్యం,మైసూరు,శివ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వంతడుపుల గ్రామంలో పశు వైద్య శిబిరం..




**ఇల్లందకుంట,ఫిబ్రవరి 06 ( మన వార్త ప్రతినిధి):**జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడి పశు వులకు ఉచిత గర్భకోశ వ్యాధుల నిర్వహణ కార్యక్రమం శుక్రవారం మండలంలోని వంతడుపుల గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. వంతడుపుల గ్రామ సర్పంచ్ సప్పి మాధవి రాజేష్ మరియు ఉపసర్పంచ మ్యాడద తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 42 పశువులకు సూడి పరీక్షలు గర్భకోశవ్యాధుల చికిత్సలు డాక్టర్లు నిర్వహించినట్లు తెలిపారు. 15 లేగదూడలకు నట్టల నివారణ మందులు 20 పశువులకు సాధారణ చికిత్సలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్ డాక్టర్ విజేందర్ గోపాల్ మిత్ర సూపర్వైజర్ రామ్ రెడ్డి ఇల్లంతకుంట జేఈవో తిరుపతి రాచపల్లి ఎల్ ఎస్ ఏ రవీందర్ టేకుర్తి ఎల్ ఎస్ ఏ కనకయ్య గోపాల మిత్రులు రావులతిరుపతి ,కోడం శ్రీనివాస్, మహేందర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి జైలు శిక్ష...




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. రూరల్ ఎస్సై రాజేష్ సమక్షంలో ప్రత్యేకంగా చేపట్టిన తనిఖీలలో బాసంపల్లి నరేష్ (35), తండ్రి బ్రహ్మయ్య, మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, నిందితుడికి ఐదు రోజుల కస్టడీ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ, ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల ప్రాణనష్టం నివారించలేని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

# 18వ వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా బండి అరుణ్ ఇంటింటి ప్రచారం ఉద్ధృతం



**-ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి బండి అరుణ్ గెలిపించాలని పిలుపు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 06 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18వ వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా బండి అరుణ్ ఇంటింటి ప్రచార జోరు పెంచింది శుక్రవారం వార్డులోని పలు కాలనీల్లో ఎయిర్ కండిషనర్ కౌన్సిలర్ అభ్యర్థి బండి అరుణ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుసుకొని ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాను ప్రతిక్షణం మన వార్డు అభివృద్ధి కోసం పాటు పడతాను మన వార్డులో ఉన్న అన్ని గల్లీలో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తాను వార్డులో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అడవులైన వారికి పింఛన్లు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తాను వార్డులో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తాను మన వార్డులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ గస్తి నిర్వహిస్తాను ప్రతి నెలకు రెండుసార్లు వార్డు సమస్యలపై అందరితో సమావేశం ఏర్పాటు చేస్తాను యువతకు క్రీడ రంగంలో ఆసక్తి ఉన్నవారికి ప్రోత్సాహిండం జరుగుతుంది

# వల్భాపుర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06 మన వార్త ప్రతినిధి**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్ శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. భోజనం నాణ్యత, శుభ్రత, విద్యార్థులకు సరిపడా ఆహారం అందుతున్నదా అనే అంశాలపై వారు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని పాఠశాల నిర్వాహకులకు వారు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం...

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ వివరాలను హౌసింగ్ పోర్టల్ లో పొందుపరచాలి...**

**-జిల్లా కలెక్టర్ కె హేమావతి...**




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 6, మన వార్త ప్రతినిధి**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ వివరాలను హౌసింగ్ పోర్టల్ లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె హేమావతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హౌసింగ్ టు బిహెచ్కె హౌస్ లనునిర్మించిన ఆర్&బి, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తిస్థాయి రికార్డులను గృహ నిర్మాణ శాఖకు అందించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ సంబంధించిన పూర్తి వివరాలను హౌసింగ్ పోర్టల్ లో పొందుపరచాలని అన్నారు. అదేవిధంగా నిర్మాణం పూర్తయిన టు బిహెచ్కె లను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈడబ్ల్యుఐడీసీ ఇఇ లు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఆర్థిక భద్రతపై అవగాహన



**పెద్దలింగాపూర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ FDLC శిబిరం..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 06 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు జిల్లెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక మరియు డిజిటల్ అవగాహన శిబిరం (FDLC) నిర్వహించారు.గ్రామ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు,పొదుపు పథకాలు,బీమా భద్రతపై అవగాహన కల్పించేందుకు ఈ శిబిరం ఉపయోగపడింది.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సాయిరాం సట్లా మాట్లాడుతూ రుణాలు,డిపాజిట్ ఉత్పత్తులు,సామాజిక భద్రతా పథకాలు (SSS),ప్రధాన మంత్రి జనధన్ యోజన (PMJD) ఖాతాలు,బీమా పథకాల ప్రయోజనాలను వివరించారు.గ్రామీణ ప్రజలు తప్పనిసరిగా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ సంవత్సరంలో పీఎంజేజేబీవై బీమా పథకం కింద 6 క్లెయిమ్‌లు ఒక్కోటి రూ.2 లక్షల చొప్పున పరిష్కరించగా,అదేవిధంగా ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.20 లక్షల క్లెయిమ్ పరిష్కరించినట్లు తెలిపారు.బ్యాంకింగ్ సేవలు ప్రజలకు ఆర్థిక భద్రతను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బోరెడ్డి శేఖర్ రెడ్డి,సర్పంచ్ గన్నారం వసంత నర్సయ్య,ఉపసర్పంచ్ ఎల్లవేని రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి,వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్,విజయ పాల డెయిరీ చైర్మన్ లగల సంపత్,రైతులు కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,పయ్యావుల కనకయ్య,భండారి రవి,సిలంబాబు,జంగిటి రాజు,బ్యాంక్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15,16వార్డులోప్రచారంలోదూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మతిన్ షరీఫ్



**కల్వకుర్తి. ఫిబ్రవరి 6. మన వార్త ప్రతినిధి.**కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో ఈనెల 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారాలుహోరాహోరీగాకొనసాగుతున్నాయి,15.16 వార్డుల కాంగ్రెస్ బలపరిచినఅభ్యర్థులు పసుల లలిత వెంకట్ రెడ్డి.అస్మిత చంద్రకాంత్ రెడ్డి ప్రచారంలోదూసుకుపోతున్నారు.15.16వ వార్డు కౌన్సిలర్ల గెలుపు కోసం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మతిన్ షరీఫ్ గారు తనదైన శైలిలో ప్రచారంచేస్తూఓటర్లనుఆకట్టుకుంటున్నారు,ఇంటింటికి తిరుగుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాలనీ ల అభివృద్ధి కోసం పాటుపడాలనిఅభ్యర్థిస్తున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే 15.16వార్డులలో సైతం కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని వారన్నారు,గత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పసుల లలిత వెంకట్ రెడ్డి. కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రామాకాంత్ రెడ్డి. మాసుల రాజు యాదవ్. ఖలీల్.చక్రం. విక్కీ.ఖద్దూస్. బాల గౌడ్. సాలం. అబ్బు. తదితరులు పాల్గొన్నారు

## 7 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎన్ సి సంతోష్ కుమార్ పెరుగుతున్న మద్దతు



**గజ్వేల్ ఫిబ్రవరి 06 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 7 వ వార్డ్ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్ సి సంతోష్ కుమార్ శుక్రవారం ఎర్రవెల్లి- సింగారం) 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని ఏ ఇంటికి వెళ్లిన కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని 7 వ వార్డు ప్రజలకు సేవ చేయడం కోసం కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నామని ప్రజలు ఆశీర్వదించి 7 వ వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు మన వార్డులో నేను చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు పుస్తె మట్టెల సంపిణీ:నిరుపేద కుటుంబంలో వివాహం జరిగే ఆడపిల్లకి పుస్తెమట్టెలు, చీర, సారె ఇవ్వడం జరుగుతున్నది.దహన సంస్కారాలకు సహాయం:పేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలకు రూ.5000 సహాయం అంతిమయాత్ర వాహణ సౌకర్యం ఏర్పాటు చేస్తాను ఈ ఎర్రవెల్లి-సింగారం) 7వ వార్డుల మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సిరికొండలో గుండె ఆరోగ్య శిబిరం

**మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 06 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామంలో శుక్రవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామీణ




ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో సుమారు 150 మందికి రక్తపోటు బీపీ,షుగర్ పరీక్షలు,ఈసీజీ,2ఊ ఈకో వంటి గుండె సంబంధిత ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించారు.ఆసుపత్రి డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడుగు విట్టల్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్,లక్ష్మీ రాజం,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గం సీఎం కప్పు క్రీడలు ముగింపు..



**-300 మంది క్రీడాకారుల హాజరు...**

**మధిర,ఫిబ్రవరి 06 ( మన వార్త):** మధిర నియోజకవర్గ స్థాయి సీఎం కప్పు టోర్నమెంట్ శుక్రవారంతో మదిర ఇండోర్ స్టేడియంలో ముగిసినవి. ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, చింతకాని,ముదిగొండ,మధిర మున్సిపాలిటీ, మండలాల నుండి క్రీడాకారులు 300 మంది హాజరయ్యారు. బాల బాలికలు షటిల్, క్యారమ్, చెస్, అథ్లెటిక్సు, యోగ, క్రీడాంశాల పాల్గొన్నారు. క్రీడాంశాల అనంతరం విజేతలకు మెడల్స్, ప్రశంస పత్రాల అందించారు. క్రీడాకారులకు బోజన వసతి ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ హాజరయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.చిన్ని మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో విజేతలు జిల్లా స్థాయిలో కబడ్డీ ,ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్,అంశాల్లో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులకు తాగునీరు, భోజనం వసతి ఏర్పాట్లు కల్పించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో యస్ జి యఫ్ సెక్రటరీ వై రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, నారాయణ, సత్యానందం, చైతన్య, బి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, క్రిష్ణా రావు, నాగేశ్వరావు,రవికుమార్, మాదవ రావు, రవి, నరసింహ రావు, ప్రవీణ్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఖాయం మెజార్టీ కోసం పోరాటం...



**రామాయంపేట ఫిబ్రవరి 6 (మన వార్త ప్రతినిధి )**రామయంపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది, రామయంపేట మున్సిపల్ లోని ఐదవ వార్డ్ లో బిజెపి బలపరిచిన అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా తన ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు, ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెడుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం చేస్తూ పబ్బ చంద్రకళ ప్రచారంలో దూసుకుపోతుంది, ప్రచారంలో ప్రజలు చంద్రకళకు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలుకుతున్నారు, దాదాపు గెలుపు ఖాయమని కేవలం మెజార్టీ కోసమే పోరాటం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో పబ్బ సత్యనారాయణ గుప్తా,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా నాయకులు శ్రీనివాస్ వెలుముల సిద్ధిరాములు, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## ఆదర్శవంతమైన వార్డుగా అభివృద్ధి చేస్తా



**-18 వ వార్డులు ఎన్నికల ప్రచారంలో కోన ధనికుమార్...**

**మధిర ఫిబ్రవరి6( మన వార్త):**కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గా పోటీ చేస్తున్నట్లు కోన ధనికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లో సుదీర్ఘంగా ప్రజలతో ఉన్నానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది,మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నారు కాబట్టి 18వ వార్డును మున్సిపాలిటీలోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దే అవకాశం, ఇప్పుడు మనకు వచ్చిందన్నారు. మధిరలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఓటరు ఉండడంటే అతిశయోక్తి కాదు అనే తరహాలో ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తానని కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు మద్దతు ఇచ్చి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 19 వార్డ్ మహమ్మద్ సోఫీ ని గెలిపిద్దాం



**-అధికార పార్టీకి ఓటేద్దాం కల్వకుర్తి అభివృద్ధి బాటలో నడిపిద్దాం...**

**కల్వకుర్తి. ఫిబ్రవరి 6 మన వార్తా ప్రతినిధి.**కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ సోఫీ గెలిపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్.భూపతి రెడ్డి. రేష్మ బేగం. ఇంటింటి ప్రచారం చేపట్టారు వారు మాట్లాడుతూ 19వ వార్డులో ఉండే వ్యక్తి మహమ్మద్ సోఫి అని సుభాష్ నగర్ కాలనీవాసులు ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అధికార పార్టీకి ఓటేద్దాంకల్వకుర్తిఅభివృద్ధిబాటలో నడిపిద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులుఅన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,డ్వాక్రామహిళలకు పావలా వడ్డీని వాళ్ళ ఖాతాలలో జమ చేయడం జరిగింది,మున్సిపాలిటీ పరిధిలో వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది, ముఖ్యంగా కల్వకుర్తి ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే వాటిలో అధికంగా ఇండ్లను పేద దళిత కుటుంబాలకు కేటాయించడం జరిగింది.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ నాయకులు 400 నుండి 500 ఇండ్లు తెస్తానని అది 20 మందికి తప్ప మిగతా డబ్బున్న వాళ్లకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ అన్నట్టు ఇచ్చారని విషయాన్ని గమనించాలని సందర్భంగా విన్నవించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో ప్రతి వార్డులో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎన్నో అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్. భూపతి రెడ్డి. రేష్మ బేగం.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ తోడు..



**-మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 06 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామంలోని మోడల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు.సాక్షి దినపత్రిక ముద్రించిన ఫిజికల్ సైన్స్,మ్యాథమెటిక్స్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసి వారి పరీక్షా సిద్ధతకు తోడ్పాటు అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బేంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మండలంలోని పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి గ్రేడ్‌లు సాధించేందుకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్,ఉపాధ్యక్షులు బొల్లారం ప్రసన్న కుమార్,ఉపసర్పంచ్ గడ్డామిద పద్మ,సాక్షి పత్రిక జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్ గౌడ్,కొయ్యేడ రాజయ్య,కుస నరేష్,చుక్క రమేష్,తదూరి అనిల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


## మద్య నిషేధం పై తీర్మానం చేసిన గ్రామస్తులు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 6 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో స్థానిక సర్పంచ్ చిలుక నాగరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు గ్రామంలో మద్య నిషేధం చేయాలంటూ గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో ఎవరు కూడా మద్యం విక్రయించ రాదని గ్రామంలో పూర్తిగా మద్య నిషేధం విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ బిజెపి నుండి కాంగ్రెస్లో చేరిక...

**రామయంపేట ఫిబ్రవరి 6 ( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మున్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న వేళ గొల్లిపర్తి గ్రామానికి చెందిన బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్



పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి మహిపాల్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తామని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చింతల స్వామి బెజవాడ నాగరాజు తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గెలుపు కోరుతూ కుటుంబ సభ్యుల ప్రచారం....

**-వార్డు సమస్యలే ప్రధాన ఏజెండాగా పనిచేస్తాం...**

**-వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయిస్తాం...**

**-7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గీస మంజుల ఆనంద్ కుటుంబ సభ్యులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక



సంఘం ఎన్నికలలో భాగంగా 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గీస మంజుల ఆనంద్ గెలుపు కోరుతూ వారి కుటుంబ సభ్యులు శుక్రవారం రోజు ఉదయం సాయంత్రం ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఈనెల 11న జరగబోయే పురపాలక సంఘం ఎన్నికలలో పుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థి గీస మంజుల ఆనంద్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా ఉన్న నీటి సమస్య , అండర్ డ్రైనేజీ సమస్య , వీధిలైట్లు వీధి కుక్కల నివారణ , కోతుల బెడద , ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం , ముఖ్యంగా రేషన్ కార్డు లేని వారికి ఇప్పించుట , పెన్షన్లు , కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయనిధి అందే విధంగా చూడడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి అందేలా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిడ్డికాడి భరత్ కుమార్ , ఇమ్మడి రాహుల్ , పల్లెపాటి ప్రత్యూష , గోర్ర శివశంకర్ , గౌలికర్ సాయి కుమార్ , గువ్వ సాయి కుమార్ , గాదె సుభాష్ , ఉమారాణి , జ్యోతి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ బరిలోకి 'రాకాస' నిహారిక ఫాంటసీ హారర్ చిత్రం రిలీజ్ డేట్ ఫిక్స్




**హైదరాబాద్** టాలీవుడ్ యువ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' సినీ ప్రియుల్లో మంచి ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో యువతలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సినిమాతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ హారర్ నేపథ్యంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో నయన్ సారిక కథానాయికగా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇంతకుముందు నిహారిక నిర్మించిన చిత్రం భారీ విజయాన్ని సాధించడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన టీజర్ ఫాంటసీ, హారర్ నేపథ్యం, హాస్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమా ఎప్పుడు విడుదల అవుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం అధికారికంగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తికాగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హాస్య అంశాలతో రూపొందుతున్న ఈ సినిమా సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## అండర్ 19 ఫైనల్లో సూర్యవంశీ తుఫాన్ శతకం భారీ స్కోరు దిశగా భారత్..!



**హరారే** అండర్□19 ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో భారత యువ జట్టు పరుగుల వరద సృష్టిస్తోంది. హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తుది పోరులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ భారీ స్కోరు దిశగా దూసుకెళ్తోంది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అద్భుత ఫామ్‌లో చెలరేగుతూ కేవలం 55 బంతుల్లోనే శతకం సాధించి ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో 20 పరుగుల వద్ద ఓపెనర్ ఆరోన్ జార్జ్ వికెట్‌ను కోల్పోయిన భారత్ కాస్త తడబడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన వైభవ్ సూర్యవంశీ కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఇంగ్లండ్ బౌలర్లపై దూకుడుగా ఆడిన ఈ జోడీ రెండో వికెట్‌కు 142 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. కెప్టెన్ ఆయుష్ 53 పరుగులతో ఔటైనా.. మరోవైపు వైభవ్ మాత్రం పరుగుల వరద పారించాడు. బౌండరీల మోత మోగిస్తూ మైదానం నలువైపులా షాట్లు సంధించిన వైభవ్ సూర్యవంశీ ప్రత్యర్థి బౌలర్లను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. ఆరు ఓవర్ల పవర్‌ప్లే నుంచే వేగం పెంచిన అతడు స్ట్రైక్ రేట్ దాదాపు 190కి చేరేలా బ్యాటింగ్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో అలెక్స్ గ్రీన్ రెండు వికెట్లు పడగొట్టినప్పటికీ.. మిగతా బౌలర్లు వైభవ్ ధాటికి తట్టుకోలేకపోయారు. తాజా సమాచారం ప్రకారం 22 ఓవర్లలో భారత్ రెండు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ సెంచరీ దాటిన తర్వాత కూడా దూకుడును కొనసాగిస్తూ భారీ స్కోరు దిశగా జట్టును తీసుకెళ్తున్నాడు. ఇంకా చాలా ఓవర్లు మిగిలి ఉ ండటంతో భారత్ మూడువందల యాభై పరుగులకు పైగా స్కోరు సాధించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది

## మద్రాస్ హైకోర్టులో హీరో విజయ్‌కు నిరాశ రూ.1.5 కోట్ల జరిమానాపై స్టే రద్దు



**చెన్నై** కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను ఎగవేతకు సంబంధించి విధించిన రూ. 1.50 కోట్ల జరిమానాను రద్దు చేయాలన్న పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. జరిమానా విధించిన ఆదాయపు పన్ను శాఖ ఉత్తర్వుల్లో ఎలాంటి చట్టవిరుద్ధం లేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. 2015□16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ తన ఆదాయపు పన్ను రిటర్న్‌లో సుమారు రూ. 35.42 కోట్ల ఆదాయం ప్రకటించారు. అయితే 'పులి' సినిమా ద్వారా వచ్చిన రూ. 15 కోట్ల ఆదాయాన్ని ఖాతాల్లో చూపలేదని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది. 2015లో ఆయన నివాసంలో జరిగిన సోదాల్లో లభించిన పత్రాలను ఆధారంగా తీసుకుని ఈ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో 2022లో ఆదాయపు పన్ను శాఖ రూ. 1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ విజయ్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, తొలుత కోర్టు మధ్యంతర స్టే మంజూరు చేసింది. అనంతరం ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు గత నెలలో తీర్పును రిజర్వ్ చేసి, తాజాగా పిటిషన్‌ను తిరస్కరించింది. విజయ్ తరపు న్యాయవాది వాదన ప్రకారం, చట్టపరంగా 2019 జూన్ 30లోపే జరిమానా ఉత్తర్వులు రావాల్సి ఉండగా 2022లో ఆలస్యంగా జారీ చేయడం చెల్లదని తెలిపారు. అయితే ఆదాయపు పన్ను శాఖ తరపు న్యాయవాది చట్ట నిబంధనల ప్రకారమే జరిమానా విధించామని వాదించారు. ఈ వాదనలను పరిశీలించిన కోర్టు, ఐటీ శాఖ నిర్ణయంలో తప్పేమీ లేదని తేల్చింది. తీర్పు అనంతరం విజయ్ తరపు న్యాయవాది అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరగా, అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే హక్కు విజయ్‌కు ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీంతో హైకోర్టు స్థాయిలో కేసు ముగిసినప్పటికీ, తదుపరి న్యాయపరమైన మార్గాలు విజయ్‌కు అందుబాటులోనే ఉన్నాయి

## అండర్ 19 ప్రపంచకప్‌లో యువ భారత్ చరిత్ర..




**హరారే,** అండర్ 19 ప్రపంచకప్ 2026లో భారత యువ జట్టు చరిత్ర సృష్టించింది. హరారే వేదికగా శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌ను 100 పరుగుల తేడాతో ఓడించి భారత్ ఆరోసారి ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇప్పటివరకు 10 సార్లు ఫైనల్‌కు చేరిన భారత జట్టు, ఆరవసారి కప్‌ను ముద్దాడటం విశేషం. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన యువ భారత్, ఫైనల్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు నమోదు చేసింది. ఈ ఇన్నింగ్స్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది 14 ఏళ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ అద్భుత శతకం. కేవలం 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన వైభవ్ చివరికి 175 పరుగులు చేసి ఇంగ్లాండ్ బౌలర్లను ముప్పతిప్పలు పెట్టాడు. అతడి విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. కెప్టెన్ ఆయుష్ మాత్రేతో పాటు మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కూడా కీలకంగా రాణించడంతో జట్టు కొండంత స్కోరు సాధించింది. భారీ లక్ష్య చేధనలో ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ఆరంభం నుంచే వికెట్లు కోల్పోతూ ఒత్తిడిలోకి వెళ్లిన ఇంగ్లీష్ బ్యాటింగ్ లైనప్‌ను భారత పేసర్లు, స్పిన్నర్లు సమర్థంగా కట్టడి చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు పడుతుండటంతో ఇంగ్లాండ్ లక్ష్యానికి దూరమైంది. చివరకు 100 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం భారత యువ క్రికెట్ వ్యవస్థ బలాన్ని మరోసారి చాటిచెప్పింది. భవిష్యత్తు టీమిండియాకు సిద్ధంగా ఉన్న ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఈ టోర్నీ ద్వారా వెలుగులోకి వచ్చారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ ప్రదర్శనను దేశవ్యాప్తంగా అభిమానులు, మాజీ క్రికెటర్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 06 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బందిహౌరాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్య లతో కలిసి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పిఓ, 1 ఎపిఓ, 3 ఓపిఓ ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు, చెన్నూరు మున్సిపాలిటీకి 36హౌహౌబృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45హౌబృందాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30హౌబృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, చెన్నూరు లో మున్సిపల్ కార్యాలయంలో, లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో, క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకువెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్కెసిఓఎ క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్హౌహౌపరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

**-రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 06 (మన వార్త ప్రతినిధి):**మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం జిల్లాలోని చెన్నూరు, క్యాతనపల్లి మున్సిపాలిటీలలోని పలు వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులలో పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, క్యాతనపల్లి, చెన్నూరు మున్సిపాలిటీల అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, చెన్నూరు, క్యాతనపల్లి, మందమర్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 28 వ వార్డును అభివృద్ధిగా తీర్చి దిద్దుతా..



**-28 వ వార్డు ఎన్నికల ప్రచారంలో అహమ్మద్ పాషా...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28 వ వార్డు లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు అహమ్మద్ పాషా తెలుపుతూ తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.వార్డులో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లో సుదీర్ఘంగా ప్రజలతో ఉన్నాన్నన్నారు. 28వ వార్డును మున్సిపాలిటీలోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దే అవకాశం వచ్చిందన్నారు. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తానని చెప్పారు.సింహం గుర్తు పై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలు మద్దతు ఇచ్చి అధిక మెజార్టీతో నన్ను గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

# అత్తింటి వేధింపులకు మహిళ ఆత్మహత్య..



**ఇల్లందకుంట,ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలంలో వరకట్నం వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం ఇల్లందకుంట మండలశీ టేకుర్తి గ్రామానికి చెందిన కన్నూరి కళ్యాణి (30) భర్త కన్నూరి కిషన్, మామ మల్లయ్య మరియు కుటుంబ సభ్యులు , అదనంగా రూ 2,00,000 రూపాయలు కట్నం గ తీసుకురావాలని తనను వేధింపులకు గురి చేయడంతో వేధింపులు తట్టుకోలేక కళ్యాణి గురువారం పురుగుల మందు తాగింది. జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. చనిపోయిందని మృతురాలి తండ్రి తాండ్ర స్వామి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# దేశం మెచ్చేలా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు..




**-అభివృద్ధి కావాలా,అరాచకం కావాలా...**

**- అభివృద్ధి అంటే కాంగ్రెస్,అరాచకం అంటే బిఆర్ఎస్,బీజేపీ...**

**జమ్మికుంట,ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి):**ఎన్నికలు వస్తేనే బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు అభివృద్ధి గుర్తుకు రావడం,ఎన్నికల్లో ఓట్ల కోసం తప్ప అభివృద్ధి చేయాలనే తపన ఆ రెండు పార్టీలకు లేదని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలో 6,7,8,9,10,11,1,2,3,13,14 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి,కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు,ప్రణవ్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం వోడితల ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్,జమ్మికుంట పట్టణ ప్రజలు ఈ సారి మార్పును కోరుకుంటున్నారనీ,పదేళ్ల తర్వాత అన్ని వర్గాలకు అందుబాటులో సంక్షేమ పథకాలు అమలు చేశామని ఇది పదేళ్లు ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు చేయలేదని విమర్శించారు.12 ఏళ్లుగా ఎంపీ గా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 12 ఏళ్లలో తీసుకురాని నిధులు ఇప్పుడు తీసుకొస్తా అనడం విడ్డూరంగా ఉందని అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం ద్వారా వార్డుల అభివృద్ధి జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మికుంట,హుజురాబాద్ పట్టణాలకు రూ 15కోట్లు నిధులు కేటాయించామని,భవిష్యత్ లో రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని తద్వారా ముఖ్యమంత్రి,మంత్రులతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువస్తామని తెలిపారు.కౌశిక్ రెడ్డికి లొల్లిల్లు తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదనీ,గతంలో ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు,ఇప్పుడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏ రోజు అభివృద్ధి గురించి ఆలోచించలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల అభ్యర్థులు తోపాటు పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,సాయిని రవి,గుడెపు సారంగపాణి,పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,సీనియర్ నాయకులు,వార్డ్ కో ఆర్డినేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 24వ వార్డులో ఆశల దీపంగా అరికిల్ల స్రవంతి విస్తృత ప్రచారం..



**-ప్రజల కష్టాల నుంచే పుట్టిన నాయకత్వం...**

**-స్రవంతి కి బ్రహ్మరథం పడుతున్న వార్డు ప్రజలు...**

**-గెలుపు దిశగా స్రవంతి అడుగులు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ 24వ వార్డులో ఎన్నికల వాతావరణం కొత్త మలుపు తిరిగింది.వార్డు ప్రజల గుండెల్లో ఆశలను నింపుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అరికిల్ల స్రవంతి భానుచందర్ ప్రచారంలో ముందంజలో దూసుకుపోతున్నారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చి, సాధారణ జీవితం గడుపుతూ ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆమె ప్రజల మధ్య నిలుస్తున్నారు.గల్లీ గల్లీ తిరుగుతూ, ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు వింటూ ఆమె సాగిస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా మారింది.వాగ్దానాలు కాదుడ అనుభవాలే ఆమె మాటలకు బలంగా నిలుస్తున్నాయి."మీ బాధలు నాకు కొత్తవి కావుడ నేనూ మీలో ఒకదానినే" అనే భావన ఆమె మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది.రోజువారీ కూలీలు, మహిళలు, వృద్ధులు ఆమె వద్దకు వచ్చి తమ ఆవేదనను చెప్పుకుంటున్నారు.వారి మాటలను ఓర్పుతో వింటూ, కన్నీళ్లను తుడుస్తూ ధైర్యం చెబుతున్న దృశ్యాలు ప్రచారంలో హృదయాలను కదిలిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని ఆమె గుర్తు చేస్తున్నారు.ఆ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు."కౌన్సిలర్ పదవి నాకు గౌరవం కాదుడ బాధ్యత" అని చెప్పిన మాటలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయి.వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, మహిళల భద్రత, యువత ఉపాధి తన ప్రధాన లక్ష్యాలని వెల్లడించారు.ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రత్యర్థుల గుండెల్లో కలవరం మొదలైంది.మహిళలు, యువత, కార్మిక వర్గాలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటూ ఆమెకు అండగా నిలుస్తున్నారు."ఒక్క అవకాశం ఇవ్వండిడ అభివృద్ధి చేసి చూపిస్తాను" అనే ఆమె పిలుపు వార్డులో మార్మోగుతోంది.మార్పు కావాలనే ప్రజల ఆకాంక్ష బలపడుతోంది.ఆ మార్పుకు ప్రతీకగా అరికిల్ల స్రవంతి పేరు నిలుస్తోంది.24వ వార్డులో ఈసారి విజయం ఎవరిదో చెప్పే తీర్పు ప్రజల చేతుల్లో ఉంది.ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమనే విశ్వాసం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

# కల్వకుంట్ల కుటుంబంతో లాలూచీపడిన సీఎం రేవంత్ రెడ్డి

**-కెసిఆర్, కేటీఆర్, హరీష్ లను ఎందుకు జైల్లో వేయడం లేదు ..**

**-ఎంపీ ధర్మపురి అరవింద్...**

**గజ్వేల్ ఫిబ్రవరి 6 మన వార్త ప్రతినిధి** కల్వకుంట్ల కుటుంబంతో లాలూచీపడిన సీఎం రేవంత్ రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లను కాపాడుతున్నట్లు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కెసిఆర్ బాటనే నడుస్తూ గత ప్రభుత్వ అవినీతితో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నట్లు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వందల కోట్లు దండుకున్న కెసిఆర్, హరీష్ రావుకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కేంద్రం నుండి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సాధిస్తూనే ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనికి కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని స్పష్టం చేశారు. లిక్కర్ కేసులో జైలు పాలైన కవిత గత ప్రభుత్వ అవినీతి, కెసిఆర్ కుటుంబ బండారం బయటపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుండి సిపిఐకి అప్పగించిన కాళేశ్వరం కేసులో చర్యల కోసం డిమాండ్ చేయడం కన్నా ముందుగా ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధ్యులైన వారిని వెంటనే జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, నాయకులు ఎల్లు రాంరెడ్డి, ఉప్పల మధుసూదన్, జశ్వంత్ రెడ్డి, పేర్ల శ్రీనివాస్, నాగు ముదిరాజ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలపై సమగ్ర సమీక్ష

**- భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు...**

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 06 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**శ్రీకాళహస్తిలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఈ రోజు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యదర్శి, తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. దర్శన క్యూలైన్లు, త్రాగునీటి వసతి, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల నివారణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, శ్రీకాళహస్తి ఆలయం ఈవో, ఆలయ చైర్మన్, బోర్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్ణయించారు.

